


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 2 మార్చి 2025 9 పేజీలు





# నేనే రాజు.. నేనే మంత్రి..

- కోరుట్ల బల్దియాలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కమిషనర్
- సమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసిన ఎన్యూమ్యూనేటర్ ఇవ్వని డబ్బులు..
- ప్రజాప్రతినిధుల జోక్యం లేకపోవటంతో రెచ్చిపోతున్న కమీషనర్
- బాధ్యతలు తీసుకున్న మరుక్షణం నుండి నాయకులకు నో రెస్పెక్ట్..
- గత కొంతకాలంగా పలు విమర్శలు ఎదుర్కొంటున్న కమిషనర్, పట్టించుకోని ఉన్నతాధికారులు
- పట్టణంలోని పలు భూములకు టీపీఓ ఫర్మిషన్ కావాలని కమీషనర్ఒత్తిడి, సెలవులో వెళ్లిన టీపివో..
- జిల్లాలో పలుచోట్ల ఇన్చార్జి కమిషనర్లతో తప్పని తిప్పలు


2లో


**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువనా అన్నట్టు ఉంది కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తీరు,ఎప్పుడు ఏదో వివాదంతో వార్తల్లో నిలుస్తున్న కమీషనర్ పై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోవడంతో నా మాటే "శాసనంగా" అన్నట్టు వ్యవహారిస్తున్నారు... జగిత్యాల జిల్లాలో ఐదు మునిసిపాలిటీలు ఉన్నాయి. ధర్మపురి,రాయికల్ మున్సిపాలిటీగా గత కొంతకాలం క్రితమే పురుడు పోసుకోగా జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి ముందునుండే ఉన్నాయి. అయితే పెద్ద మున్సిపాలిటీలో కూడా కమిషనర్ల లేమితో బాధపడుతున్నారు, జగిత్యాల కోరుట్ల మెట్పల్లి మూడు పెద్ద పట్టణాలే, జగిత్యాల జిల్లా కేంద్రం కాగా కోరుట్ల, మెట్పల్లి డివిజన్ కేంద్రాలుగా ఉన్నాయి. కానీ అంత పెద్ద మున్సిపాలిటీలో మాత్రం ఇన్చార్జ్ కమిషనర్లు ఉండడంతో ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది...




# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలి

- సెర్ఫ్ సి. ఈ. ఓ దివ్యదేవరాజన్
- నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు
- మార్చి 01 నుంచి నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ
- సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్. లను తయారు చేయాలి


2లో


**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ అన్నారు. శనివారం సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్‌లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. సెర్ఫ్ సి ఈ ఓ దివ్యదేవరాజన్ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని,






సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్‌లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అంధులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం

# యూరియా బస్తాలను దిగుమతి చేసిన అధికారులు..

**సూర్య మల్యాల**



సూర్య ఎఫెక్ట్




మల్యాల మండలం తక్కల్లపల్లి గ్రామంలో ప్రాథమిక. వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం పంపిణీ చేసిన యూరియా బస్తాల కొరతపై రైతన్నల అగచాట్లు అనే వార్త కథనాన్ని సూర్య దినపత్రికలో ప్రచురితమైంది.. ఈ కథనానికి స్పందించిన సంబంధిత అధికారులు శనివారం 450 యూరియా బస్తాల లారీ లోడుతో సింగిల్ విండో అధికారులు దిగుమతి చేసుకున్నారు.. సింగిల్ విండో అధికారుల నిర్లక్ష్య వైఖరి పై వార్త కథనాన్ని సూర్య పత్రికలో ప్రచురించి తమకు యూరియా బస్తాల కొరత లేకుండా చేయడంతో రైతులు సూర్య పత్రిక ప్రతినిధికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 2 మార్చి 2025




## శ్రీ వేణు గోపాల సీడ్స్ ఫార్మర్ (మ్యాక్స్) సొసైటీ కిహాడ్ హాక్ కమిటీ ఎన్నిక

### - పోలీస్ పహారా - భయాందోళనలో రైతులు

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని గాలిపల్లిలో శ్రీ వేణు గోపాల సీడ్స్ ఫార్మర్ (మ్యాక్స్)సొసైటీకి హాడ్ హాక్ కమిటీ అధ్యక్ష,సభ్యులను పోలీస్ పహారా లో జిల్లా సహకార అధికార కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్,ఎన్నికల అధికారి ఇ. లచ్చయ్య నియమించుకున్నట్లు తెలిపారు.శనివారం మండలం లోని గాలిపల్లి లో శ్రీ వేణు గోపాల సీడ్స్ ఫార్మర్ ఆవరణలో రైతు సభ్యులతో సర్వ సభ్యసమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతు సభ్యుల్లో నుండి 5 గురు సభ్యులను ఎన్నుకోవడానికి ఒకరు ప్రతిపాదించడం,ఒకరు బలపర్చడం ద్వారా హాడ్ హాక్ కమిటీ సభ్యుల్లో నుండి చైర్మన్ పదవికి ఏకగ్రీవంగా ఏనుకున్నారు.చైర్మన్‌గా జంగారి కిష్టారెడ్డి, సభ్యులుగా సింగిరెడ్డి రమణారెడ్డి, బద్దం అనంత రెడ్డి, పల్లే మధు సుధన్ రెడ్డి, బద్ధం సుభాస్ చంద్రరెడ్డి లు గా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి లచ్చయ్య మాట్లాడుతూ హాడ్ హాక్ కమిటీ పదవి కాలం కేవలం నెల రోజుల్లోపే కొనసాగుతారని,సభ్యుల సమన్వయంతో ఓటరు జాబితా ను తయారు చేసి గ్రామ పంచాయతీలో నోటీస్ బోర్డు పై అతికించిన 15 రోజుల్లోపు అధ్యక్షులు, పాలకవర్గం ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు.సొసైటీ కి గత రెండేళ్లుగా ఇంచార్జిగా తాత్కాలిక చైర్మన్, జనరల్ మేనేజర్, సభ్యులుగా కొనసాగారు. సొసైటీలో కొంత అవకతవకలు జరిగయంటూ జిల్లా ఎస్పీ, జిల్లా సాహకార అధికారికి పిర్యా దులు చేసుకున్నారు.హాడ్ హాక్ కమిటీ ఎన్నికకు జిల్లా సహాకార అధికారి సూచన మేరకు సిరిసిల్ల రూరల్ సిఐ ఆదేశాను సారంతో ఎస్సై కదిరే శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ లు పహారా చెపకట్టారు. పోలీస్ పహారా తో రైతు సభ్యులు భయందోళనకు గురి చేస్తూ ఎన్నికలు నిర్వహించడంపట్ల ఏమిటని పలువురు రైతులు ముచ్చటించారు.ఈ సమావేశం లో తాత్కాలిక ఇంచార్జి అధ్యక్షులు పుల్లు గారి చంద్రా రెడ్డి, జనరల్ మేనేజర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు రాజేంద్ర ప్రసాద్, బి. రాములు,గాలిపల్లి ప్యాక్స్ సిఇఓ నంది మల్లేశం, రైతు సభ్యులు వున్నారు.

## పెండింగులో ఉన్న స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

### - విద్యాశాఖ మంత్రిని నియమించాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్

**సూర్య గంభీరావుపేట**




పెండింగులో ఉన్న స్కాలర్షిప్‌లు ఫీజు రియంబర్స్మెంట్ లు వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు శనివారం నిరసన కార్యక్రమం చేపటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై చిన్న చూపు చూస్తుందని మండిపడ్డారు. గుళ్ళు గోపురాలు మద్యంపై ఉన్న శ్రద్ధ విద్యా వ్యవస్థపై లేదన్నారు. ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు అధికారంలోకి వస్తే బకాయిలు వెంటనే చెల్లిస్తామని హామీ ఇచ్చి హామీల అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు చెప్పడానికి విద్యాశాఖ మంత్రి లేదని వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. డిగ్రీ కళాశాల యజమానులు కళాశాలలు బందు చేసి ధర్నా నిర్వహిస్తే కొంత మేర విడుదల చేస్తామని హామీ ఇచ్చిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదని వెంటనే పెండింగులో ఉన్న బకాయిలు చెల్లించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని కళ్యాణ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్, ఈశ్వర్, మనిశ్వాంత్, అజయ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల నారాయణ పాఠశాలలో సైన్స్ దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**





నారాయణ పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా అకాడమిక్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో సైన్స్ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జోనల్ ఏజీఎం చైతన్య రావు,జిఎం గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దైనందిన జీవితంలో ఉపయోగించే సైన్స్ ప్రాముఖ్యతను తెలియజెయడానికి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు.మానవ సంక్షేమం కోసం, సైన్స్ రంగంలో అభివృద్ధికి సంబందించిన అంశాలను,కొత్త టెక్నాలజీలను, శాస్త్రీయ దృక్పథం ఉన్న పౌరులకు అవకాశం కల్పించడం,సైన్స్ టెక్నాలజీని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు.ప్రతి ఏటా సైన్స్ డే ను ఒక్కో ఆలోచనతో దేశం నిర్వహిస్తుందని,ఈ సంవత్సరం ఫిబ్రవరి 28న సైన్స్ డే ను థీమ్ వికసిత్ భారత్,సైన్స్ ఇన్నోవేషన్,ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడమనే ఆలోచనతో ముందుకు వెళుతుందని,భవిష్యత్తులో భారతీయ విద్యార్థులు గొప్ప సైంటిస్టులుగా విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీజీఎం వెంకట రమణా రెడ్డి,ఆర్ఐ సత్యం రావు,ప్రిన్సిపాల్ జిమోల్,అకాడమిక్ డీన్ మహేష్, ఏవో రాజేశం,కోఆర్డినేటర్ ప్రవీణ్,శ్రావణి,రవళి,వైస్ ప్రిన్సిపాల్ చైతన్య, రజిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య రుద్రంగి**



పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి జరుగుతున్న ఏబీసీడీ వర్గీకరణపై ఉద్యమ సమయంలో నేలకొరిగిన మాదిగ అమరవీరులను స్మరిస్తూ వారికి నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్య క్షులు సింగారపు గంగారాజం, సభ్యులు చెప్యాల సంజీవ్, పెద్దులు, శ్రీనివా స్, చిన్న రెడ్డి, నారాయణ, బాబు,ఆనంద్, అశోక్, గంగారం, ప్రసాద్, ప్రసాద్, జలంధర్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక కేంద్రాలను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ ఆరోగ్య కేంద్ర పరిధిలోనీ బీవై నగర్,శివనగర్,ప్రగతి నగర్ వ్యాధి నిరోధక టీకాల కేంద్రాలను జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేసినారు.అంగనవాడి కేంద్రంలో పిల్లల వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమంలో మిగిలిపోయిన 0-5 సంవత్సరాల పిల్లల టీకాలు వెయ్యని పిల్లల వివరాలు, తీసుకున్న వారి వివరాలను పరిశీలించారు.పిల్లలకు టీకాలు ఇచ్చిన తర్వాత 2 గంటల వరకు అబ్జర్వేషన్ లో ఉంచాలని,టీకాలు వేసిన తర్వాత ప్రతికూల సంఘటనలు జరిగితే చికిత్స కై దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి లేదా సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని సూచించారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దిన వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట**



ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. పద్మ శ్రీ ఎమ్మార్పిఏస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ ఆదేశానుసారంతో మండల కమిటీ అధ్యక్షులు మంద రాజు ఆధ్వర్యంలో డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవరణలో అసువులు బాసిన అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, గుండ్రేడ్డి రాజు, పసుల వెంకటి,మంకాల బాబు,మచ్చ రాజేశం, సురేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు వున్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారికి నివాళులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భగవంతం అధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్గీకరణ కోసం 28 ఏళ్ల నుంచి పోరాడి అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రాజం, రాజేష్, గంగరాజు, నరేశ్, కుమార్, చంద్రయ్య ఉన్నారు.

## తక్షశిల హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల తక్షశిల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.జాతీయ సైన్స్ దినోత్సవం సంద ర్భంగా సిరిసిల్ల పట్టణంలోని తక్షశిల హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. విద్యార్థిలే స్వయంగా తయారు చేసిన ఇన్నోవేషన్స్‌ను ప్రదర్శించారు. నేటి ఆధునిక సాంకేతిక రంగంలో వస్తున్న కొత్త కొత్త మార్పులకు అను గుణంగా ఈ ఎన్నోవేషన్స్ చేపట్టారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధ తులు, ఆటోమెటిక్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టం,రోబోటిక్స్ పనితీరు వంటి వాటిని విద్యార్థుల స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి ఇన్నోవేషన్‌ను తిలకించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**సూర్య గంభీరావుపేట**



భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా రెడ్డబోయిన గోపి ఎంపిక కావడం పట్ల గంభీ రావుపేట మండల ముదిరాజ్ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్ల నర్సయ్య బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఈరవేణి బాలయ్య, రోడ్డపోచయ్య, దండవేణి ప్రవీణ్, నాగారపు దేవేందర్, పిట్ల బాబు, దండవీని లక్ష్మణ్, కరణాల శ్రీనివాస్, ఈరవేణి లక్ష్మీనరసయ్య, ఇట్లా బాలరాజు, ఈరవేని లక్ష్మయ్య, మీనయ్య, సంజీవ్, శ్రీశైలం, దేవయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీహెచ్ఏ కార్డుల కోసం సీనియర్ సిటీజెన్ల పడిగాపులు

**సూర్య జగిత్యాల**

70 ఏళ్ళు నిండిన సీనియర్లు సిటీజెన్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎబి హెచ్ ఏ (ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ అనారోగ్య యోజన)పథకం కార్డుల జారీ కోసం సీనియర్ సిటీజేన్లు పడిగాపులు కాస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం సంఘం కార్యాలయంలో పలువురు 70 ఏళ్ళు దాటిన సీనియర్ సిటీజేన్స్ విలేకరులతో మాట్లాడారు.ఏ.బి.హెచ్.ఏ.కార్డులు గత నెల రోజులుగా ఆన్ లైన్ లో డౌన్ లోడ్ కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్లకు ఆరోగ్య సలహాలు అనే పుస్తకాన్ని సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలో 70 ఏళ్ల పై బడిన సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రధాన మంత్రి మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ఆరోగ్య భీమా పథకంలో 37 లక్షల మంది అర్హులని, రాష్ట్రంలో 14 వేలకు పైగా నమోదు చేసుకున్నారని వివరించారు.కాగా రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీకి ఏ.బి.హెచ్.ఏ అనుసంధానం చేస్తేనే కార్డులు డౌన్ లోడ్ అయ్యి వైద్య సేవలు అందుతాయన్నారు. ఇప్పటికే పొరుగు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ వైద్య సేవా పథకంతో కేంద్ర పథకాన్ని అనుసంధానం చేసి కార్డులను అందిస్తే వైద్య సేవలు అందుతున్నాయన్నారు.దీనిపై రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ శివశంకర్‌ను తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో కలిసి కోరగా సాంకేతిక సమస్యలను తొలగించి త్వరలోనే కేంద్ర పథకం కార్డులు డౌన్ లోడ్ అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లంవిజయ్, పి.సి. హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కె.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, రాజ్ గోపాల్ చారి,కరుణ, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చి రెడ్డి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి, దేవేందర్ రావు, నారాయణ, సంజీవ రావు, గౌరీశంకర్ పాల్గొన్నారు.



# క్షేత్ర పర్యటనతో ప్రయోగాత్మక విజ్ఞానం

**- మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ - మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల క్షేత్ర పర్యటన**

**సూర్య జగిత్యాల అర్బన్**

విద్యార్థుల క్షేత్ర పర్యటనల ద్వారా ప్రయోగాత్మక విజ్ఞానం పెంపొందితోందని జగిత్యాల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ అన్నారు.ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల తెలుగు విభాగం, ఆంగ్ల విభాగం జంతు శాస్త్ర విభాగం, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం పొలాస పరిశోధన స్థానంలో క్షేత్ర పర్యటనను నిర్వహించారు.ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా పొలాసలో చారిత్రిక ప్రదేశమైన పౌలస్త్య బ్రహ్మేశ్వర దేవాలయాన్ని చేరుకొని ఆ దేవాలయానికి సంబంధించిన శాసనం, శిల్పాలు వాటిని పరిశీలించారు.దేవాలయానికి సంబంధించిన చారిత్రక పౌరాణిక ప్రాశస్త్యాన్ని గూర్చి దేవాలయ వ్యవస్థాపక నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం సమీపంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల లోని ఎంటమాలజీ విభాగాన్ని సందర్శించారు. పంటకు మేలు చేసే మిత్ర పురుగులు హాని కలిగించే పురుగులను గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. అలాగే కీటకాలను సేకరించే వివిధ రకాల పరికరాలు, వాటిని నిల్వ ఉంచిన విధానం, కీటకాలతో తయారు చేసిన చిత్రపటం విద్యార్థులను ఆకట్టుకుంది. వర్మీ కంపోస్టింగ్ యూనిట్ ను సందర్శించి వానపాముల ద్వారా కంపోస్టు తయారీని ప్రయోగాత్మకంగా తెలుసుకున్నారు. కృత్రిమ ఎరువులు వాడకుండా పంట దిగుబడి పెంచడంలో వర్మీ కంపోస్ట్ పాత్ర కీలకమని కళాశాల నిపుణులు తెలిపారు. ఆదాయ వనరుగా వెర్మికంపోస్ట్‌ను ఏ విధంగా మలచుకోవచ్చో విద్యార్థులు తెలుసుకున్నారు. జంతు శాస్త్ర విభాగం అధ్యాపకులు నీరజ, లక్ష్మణ్, తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ ప్రమోద్ కుమార్, జి శ్రీలత,చరిత్ర విభాగం అధ్యాపకులు ఎస్. మల్లికార్జున్,ఆంగ్ల విభాగం అధ్యాపకులు డి.సునీత, వై వెంకట సాయి, పర్యవేక్షణలో దాదాపు 100 మంది విద్యార్థినులు ఈ క్షేత్రాన్ని పర్యటించి వైజ్ఞానికపరమైన, చారిత్రికపరమైన, సాంస్కృతికపరమైన విషయాలను తెలుసుకొని వాటి గురించి అవగాహనతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. ఇలాంటి క్షేత్ర పర్యటనల వల్ల విజ్ఞానతో పాటు మానసిక వికాసం కూడా కలుగుతోందని విద్యార్థులు పేర్కొన్నారు.




# సీసీ కెమెరాలు ప్రారంభించిన సీఐ, ఎస్ఐ

**సూర్య ఎండపల్లి**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని ధర్మపురి సి ఐ రాంనరసింహ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామం గ్రామాల్లో ఉన్న ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్న ఆదేశాలు,మేరకు జగిత్యాల డిఎస్పి డి.రఘు చందర్ సూచనల మేరకు మండలంలోని కొత్తపేట గ్రామంలో మార్కండేయ స్వామి ఆలయంలో నాలుగు సీసీ కెమెరాలను ధర్మపురి సి ఐ రాం నరసింహా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతపరంగా గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి, గ్రామంలో దేవాలయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అందరూ ప్రతి గ్రామంలో, ప్రార్థన మందిరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని,నేరాల నియంత్రణకు శాంతి భద్రతలు కాపాడడానికి పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం సీసీ కెమెరాల ఏర్పాటులో సహకారం అందించిన ఆలయ కమిటీ చైర్మన్ పురుషోత్తం కమిటీ సభ్యులకు సిఐ రాంనరసింహ రెడ్డి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఆర్.ఉమ సాగర్, కానిస్టేబుల్ అదిల్ పాల్గొన్నారు.



# నలంద హై స్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్ లోని నలంద హై స్కూల్లో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్ని జంతు శాస్త్రం వృక్షశాస్త్రం విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు సైన్సు గురించి ఆలవాట్లు, విజ్ఞానాన్ని ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశ్యంగా ఈ వేడుకలు చేపట్టబడ్డాయి.ఈ కార్యక్రమంలో నాన్-సైన్స్ విభాగం విద్యార్థులకు ల్యాబ్‌లలోని స్పెసిమెన్‌లు, వివిధ మోడల్స్, ల్యాబ్ ఆపరేటర్లు ప్రదర్శించి, సైన్స్ సూత్రాలను అర్థం చేసుకోవడానికి సహాయపడింది. అలాగే, కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో క్విజ్ పోటీ కూడా నిర్వహించి, విజేతలను అభినందించారు. తదుపరి సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిని పాల్ వావోలిల్, తామస్ రామన్ ఎఫెక్ట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. వారు సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించుకోవాలని, అలాగే ప్రస్తుతకాలంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సైన్సు విషయాలను అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.



## శివ పార్వతుల కళ్యాణాన్ని విజయవంతం చేయాలి

**సూర్య కోరుట్ల రూరల్**

కల్లూరులో నిర్వహించనున్న శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం ఆదివారం మధ్యాహ్నం నిర్వహించినట్లు మాజీ సర్పంచ్ అంజయ్య తెలిపారు కళ్యాణానికి గ్రామ ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు కళ్యాణాన్ని తిలకించి అనంతరం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతిసంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారికి అర్చనలు, కుంచామృతఅభిషేకాలు నిర్వహిస్తారని మాజీ సర్పంచ్, వన తడుపుల అంజయ్య, తెలియజేశారు. కావున పరిసర గ్రామాల. భక్తులు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దంతుల దేవేందర్ మాజీ చైర్మన్లు కేతం రమేష్, సిహెచ్ జగన్ రావు, రమేష్, మల్లారెడ్డి, గజం కిషన్, గంగాధర్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఉద్యమ అమరవీరులకు నివాళులు

**సూర్య పెగడపల్లి**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఎమ్మార్పిస్ మండల శాఖ ఆధ్వర్యంలో గత ముప్పై ఏళ్ల నుండి ఎమ్మార్పిస్ ఉద్యమం లో జాతి లక్ష్య సాధనకై అసువులుబాసిన మాదిగ అమరవీరులను స్మరించుకుని నివాళులర్పించి వారి త్యాగలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మోదుంపెల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శులు కొత్తూరి బాబు,నక్క గంగాధర్, బొమ్మేన స్వామి, దీకొండ మహేందర్,తడగొండ తిరుపతి,బాలే అంజయ్య,కొత్తూరి శంకర్, సుంకే రాజయ్య,రాచర్ల భూమయ్య,కుంటాల బాబు, బొమ్మేన వినోద్,ఈరెల్లి రాయమల్లు, నలువాల లక్ష్మణ్, బొమ్మేన బాబు, ధోనకొండ కృష్ణ, ఆరెల్లి రాకేష్, ఆరెల్లి నారాయణ, తడగొండ అంజయ్య, కొత్తూరి అనిల్, కొత్తూరి లక్ష్మణ్, తడగొండ ప్రభుదాస్, బేక్కెం అంజయ్య, మల్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళా విజయవంతం చేసిన ప్రధాని మోడీ, యూపీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య జగిత్యాల**



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమాహారంగా పేరుగాంచిన మహా కుంభమేళా ఘనంగా నిర్వహించినఒదుకు జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద శనివారం భారత్ సురక్ష సమితి నాయకులు ప్రధాని మోడీ, యూపీ సీఎం యోగి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాయకులు మాట్లాడుతూ ఐక్యత కోసం నిర్వహించిన ఈ మహాయజ్ఞం విజయం సాధించిందని, భారతీయ సంస్కృతి ఐక్యతకు ఈ మహా కుంభమేళా నిదర్శనంగా నిలి చిందని అని అన్నారు.అంచనాలను మించిపోయేలా కోట్లాది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు తరలివచ్చారని, నవ భారత నిర్మాణానికి ఇది సంకేతమని అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయన, చిట్ల గంగాధర్, వేముల పోచమళ్లు, నారెందుల శ్రీనివాస్, బషెట్టీ ప్రభాకర్, వేముల దేవరజం, ఎడమల వెంకట్ రెడ్డి, కస్తూరి లక్ష్మా రెడ్డి, తూనికి అంజన్న, గదసు భుమన్న, రాపర్తి రవి, సిరిపురం గంగారాం, బండారి మల్లికార్జున్, బోగ దేవన్న, కొత్తకొండ బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

# సన్ షైన్ స్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు

## - మైమరిపించిన చిన్నారుల పిండి వంటలు - కరస్పాండెంట్ కు పలువురి అభినందనలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ పాఠశాలలో అద్భుతమైన రుచి కలిగిన వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో భాగంగా చిన్నారుల పిండివంటలు పలువురిని మైమరిపించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని పిల్లలకి సూచించారు. మొబైల్ వాడడం వల్ల కలిగే నష్టాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు కూడా స్వయంగా మంచి ఆహారం పిల్లలకి అందించాలని కోరారు. గత 13 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నజీర్‌ను అభినందించారు. ఈ ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమంలో గోపగోని సారయ్య గౌడ్ తో పాటు సినీనటి, సోషల్ యాక్టివిస్ట్ శిరీష, సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ప్రత్యేక వంటకాలలో భాగంగా తెలంగాణ (అంబలి, సర్వపిండి, జొన్న రొట్టె), కేరళ (స్విట్ కేక్, నెయ్యి అప్పం, సుహెన్), మహారాష్ట్ర (పూర్ణంపోలి మోదక్, పావ్






భాజీ), ఆంధ్ర ప్రదేశ్ (పెసరట్టు, ఫిష్ ఫ్రై, పునుగులు), తమిళనాడు (గోంగూర చికెన్, లస్సి, ఎగ్ పరాటా), కర్ణాటక (స్ప్రింగ్ రోల్స్, ఉపిట్టు కేసరిబాత్) వంటకాల ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కరస్పాండెంట్ సయ్యద్ నజీర్‌తో పాటు పలువురు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుండి డిజిటల్ విద్యని బోధిస్తున్నారని తెలియజేశారు. దీని వల్ల ప్రతి పిల్లవాడు నేర్చుకొనే విద్యా విధానంలో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు. ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమం ప్రాధాన్యత ను తెలియజేస్తూ, ఆరోగ్యమే మహాభాగ్యం మన ఆరోగ్యం మన బాధ్యత అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో పిల్లలు పెద్దలు అందరూ జంక్ ఫుడ్‌కు అలవాటు పడుతున్నారని దీనివల్ల అనారోగ్య పాలవుతున్నారని మనం తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల జాగ్రత్త పడాలని, అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇటువంటి తిను బండారాలకు పిల్లలు దూరంగా ఉంచాలని సూచించారు. దీనిలోని భాగంగానే విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని మా పాఠశాల ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రస్తుత సమాజం వంటలు చేసే నైపుణ్యానికి గిరాకీ పెరిగిందని, ప్రతి ఒక్కరు దీనిపైన కూడా అవగాహన పెంచుకొని ఈ రంగంలో కూడా



రాణించడానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో వంటకాలను స్వయంగా తయారు చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 115 రకాలపై వంటకాలు ప్రదర్శించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు వీటిని స్వీకరించి తమ బాల్యపు అనుభూతులను నెమర వేసుకొని చిన్నారులను అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని తల్లిదండ్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్, ఏఎస్ఐ నీలిమ, నాయకులు నక్కల కొమురయ్య, జంగా స్వామి రెడ్డి, బూర్ల తిరుపతి, సుధాకర్ రెడ్డి, పాఠశాల ఇన్చార్జి నిహారిక, ఉపాధ్యాయులు మమత, అంజుమ్, చిత్ర, నరేష్, సుప్రియ, నిహారిక, జెస్సీ, సుమలత, శ్రీ లక్షిత, లీల, మౌనిక, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలి మహాసభ విజయవంతం చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఈనెల 9న హైదారాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని సంఘం పెద్దపల్లి జిల్లా హడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య పిలుపునిచ్చారు. పెద్దపల్లిలో శనివారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో నీలయ్య మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి పద్మశాలీలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం నాయకులు కందగట్ల స్వామి, కామార్తపు మురళి, గడ్డం జగన్నాథం, రామచంద్రం హాజరై మాట్లాడుతూ పద్మశాలీల హక్కుల సాధనకు అందరూ ఏకం కావాలని కోరారు. హైదారాబాద్ కు పద్మశాలి సంఘం సభ్యులను తరలించేలా ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు అడెపు సుధాకర్, గుండేటి రాజేష్, గ్యాజంగి లక్ష్మన్, బూర్ల లక్ష్మీనారాయణ, దాసరి ఉష, డివిఎస్ మూర్తి, వేముల రాజమౌళి, సబ్బని రాయమల్లు, కొండి సతీష్, మామిడాల రమేష్, దేవసాని లక్ష్మీపతి, వోడ్నాల శంకరయ్య, అమ్మదాస్, కొండ సత్యనారాయణ, బత్తుల రమేశ్, తాటిపాముల రవీందర్, నల్ల వెంకన్న, పేగడ పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




విశ్వబ్రాహ్మణ కార్పో రేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా సమావే శంలో మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురవుతున్న విశ్వబ్రాహ్మణుల సమస్యలో పరిష్కరించాలని కోరారు. అనంతరం పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షునిగా ముల్కల గోవర్ధన్ శాస్త్రి, పెద్దపల్లి యూత్ అధ్యక్షుని నియమించారు. సమా వేశంలో రాజ్యలక్ష్మి, ప్రసాద్, ఆంజనేయులు, రాజేందర్, నర్సింహ చారి, సాయి చరణ్, వీరా చారి, వైకుంఠ చారి, శ్రీనివాస చారి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన షేక్ సాకేర అనే నిరుపేద మహిళకు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో వకీల్ పల్లి గనిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గడ్డం సతీష్ జయశ్రీ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి యువబలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ నెలకు రూ.వంద-ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగ



స్వామ్యం కావడం అభినందనీయమని, మీ కుటుంబంలో జరిగే మధురమైన లక్షణాలను ఒక మంచి జ్ఞాపకంగా మార్చుకోవడానికి మా టీం ద్వారా మరింత మంది పేదలకు సేవలు అందివ్వడానికి కృషి చేస్తున్న దాతలకు, యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందివ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, చింతల శ్రీనివాస్ రెడ్డి, వీరగోని సంతోష్, మంద సురేష్, అత్తే బాబు జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**సూర్య - పెద్దపల్లి రూరల్**




ఈనాడు పత్రిక వారు నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభ పాటవాల పోటీలో నోబెల్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శనివారం పెద్దపల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో 50 మంది పాల్గొనగా నోబెల్ స్కూల్ విద్యార్థులకు రెండు ప్రథమ బహుమతులు, ఒకటి ద్వితీయ బహుమతులు గెలుపొందారు. క్విజ్‌లో అంజనీ కుమార్, స్పీచ్‌లో తేజస్విని ప్రథమ బహుమతి, డ్రాయింగ్‌లో సాయి రీత్వికకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో షబానా బేగం, సంయుక్త, టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



స్థానిక శ్రీవాణి ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ఔతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విజ్ఞాన శాస్త్రవేత్త సర్.సి.వి.రామన్ జన్మదినం పురస్కరించు కొని విద్యార్థులు తమ సృహనాత్మకతను విజ్ఞానాన్ని ప్రదర్శించే అరటదైన అవకాశాన్ని పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు వర్కింగ్ మాడల్స్ రూపంలో తమ ప్రతిభను కనబరిచారు. సైన్స్ ప్రదర్శనల్ విద్యార్థులు సాం కేతికత పర్యావరణ పరిరక్షణ సారశక్తి వినియోగం వాక్యూమ్ క్లీనర్ వాల్ వెన్ను పిస్ కల్చర్ చేపల పెంపకం విటమిన్ ఎ.బి.సి శరీర నిర్మాణశాస్త్రం, రసాయన పరిణామాలు మ్యాల మెటిక్స్ వంటి విభిన్నీ అంశాలు ప్రదర్శించారు. విద్యార్థులందరు సైన్సపట్ల ఇష్టాన్ని పెంపొదించుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమానికి ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్ T.రాజకుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. కార్యక్రమములో కరస్పాడెంట్ గూళ్ళు లక్ష్మణ్ కుమార్, ప్రిన్స్‌పాల్ మేడం గూళ్ళు మానస, ఎస్.అశోక్, సైన్స్ టీచర్ సాయిప్రసన్న, మ్యాత్స్ టీచర్ డి.శైలజ, ఉపాధ్యాయుల పోషక బృందం, విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని అప్పన్నపేట జిల్లా పరిషత్ పాఠశాలలో వార్షి కోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈవో మాధవి, పీఎం షేక్‌లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డీఈవో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విధ్యార్థులు మంచి క్రమశిక్షణను అలవరచు కొని, విద్యార్థి దశ నుండి కష్టపడి చదివి ఉన్నత శిధిరాలు అధిరోహించాలని, మంచి ఉత్తిర్ణతతో మొదటి స్థానంలో నిలవాలని పాఠశాల, తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ హనుమంతు, డి సి ఈ బి సెక్రెటరీ రామ్ రెడ్డి, ఎగ్జామినేషన్ ఇంచార్జ్ ఆగయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చింతపండు సంపత్, హెచ్ఎం పురుషోత్తం, టీచర్లు రామేశ్వర్, అశోక్, డాక్టర్ వేల్పుల సురేందర్, కన కయ్య, విజయ రాణి వాసంతి జ్యోతి, శ్రీనివాస్ భాస్కర్, మరియు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓదెల, కొలనూర్ పాఠశాలలను తనిఖీ చేసిన డిఇఓ

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను డీఈవో మాధవి శనివారం రోజు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థినిలతో మాట్లాడుతూ పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. కొలనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాట్లాడిన డిఇఓ మార్చి 21 నుంచి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఏ విధంగా సంసిద్ధులు అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎందరు విద్యార్థులకు 10 జిపిఏ వస్తుందని అడగ్గా ముగ్గురు విద్యార్థులు సంసిద్ధత వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి జ్యోతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్లో ఘనంగా సైన్స్ డే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం అలుగునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్లో విద్యార్థులు ఘనంగా సైన్స్ డే వేడుకలు జరుపుకున్నారు.ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీకర్ సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని







ప్రారంభించారు. పాఠశాలలకు చెందిన 6,7, 8, 9,10తరగతుల విద్యార్థులు నైట్రోజన్ దయాక్సైడ్ వాయువు, మూత్రపిండాల వర్కింగ్ మోడల్, డైనమో మొదలగు భౌతిక, రసాయనిక,జీవ శాస్త్ర ప్రయోగాలు చేస్తుంటే పలువురు ఆసక్తిగా తిలకించారు.అనంతరం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రాజెక్టు ఆధారిత అభ్యసన సంబంధించి వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పారమిత, ఎక్స్‌ప్లోరిక పాఠశాలల చైర్మన్ డా. ఈ. ప్రసాదరావు మాట్లాడుతూ ఇలాంటి సృజనాత్మక సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక్కన వేదిక అని, ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు ఎం.ప్రసాద్, ప్రిన్సిపాల్ ఏం. శ్రీకర్, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్, కే.వెంకటేష్, ఎస్.వీ.ఎస్.రావు పాల్గొన్నారు.

## వర్గీకరణ మృతులకు నివాళులు

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన ఉద్యమంలో మృతి చెందిన పలువురికి శనివారం హుజురా బాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయ కులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎస్సీ వర్గీకరణ కోసం వారు చేసిన త్యాగాలు మరువలేని అని అన్నా రు. సంస్మరణ దినోత్సవం సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాజీ కౌన్సి లర్ ముక్క రమేష్, ఇమ్మడి శ్రీధర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ శేఖర్, నాయకులు బొరగాల రాజ్ కుమార్, మొలుగూరి ప్రభాకర్, మోరే మధు, ఎర్ర రాజ్ కుమార్, మొలుగు శ్రీనివాస్, బొడ్డు ఐలయ్య, దేవునూరి రవీందర్, బొడ్డు సంజీవ్, అందాసీ నారాయణ, అరికిల్ల ఐలయ్య, మొలు గూరి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు క్రీడాకారులను ఈనెల 2వ తేదీ ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి హాకీ క్రీడలు ఈనెల 16 నుండి 18 తేదీ వరకు హుజురాబాద్‌లోని హైస్కూల్ గ్రౌండ్ లో రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ టోర్నమెంట్ జరగను న్నట్లు ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు ఎంపిక కార్యక్రమం ఉమ్మడి జిల్లా హాకీ క్లబ్ సెక్రటరీ సురేందర్ సింగ్ ఆధ్వర్యంలో జరుగునని తెలి పారు. అర్హత కలిగిన క్రీడాకారులు తమ తమ హాకీ ఇండియా ఐడి కార్డుల తో సెలక్షన్లకు రావాలని కోరారు. ఈ సమావేశంలో హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఉమా మహేశ్వర్ పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణ వాసులు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించాలి

**- మున్సిపల్ కమిషనర్**

**సూర్య,చొప్పదండి**



2024-2025 ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగుస్తున్నందున పట్టణములోని ఆస్తిపన్ను, నీటిపన్ను, లైసెన్సీఫీజు, అడ్వర్టైజ్మెంట్ ఫీజు బకాయదారులు తమ పన్ను బకాయలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కే. నాగరాజు విజ్ఞప్తి చేశారు. పన్ను బకాయిలు చెల్లించుటకు డిమాండ్ నోటీసులు, ఫ్లెక్సీలు, మైక్ అనౌన్స్మెంట్,పత్రికా ప్రకటనల ద్వారా పలుమార్లు తెలియచేశామని తెలిపారు. పట్టణములోని నివాస, గృహ,వాణిజ్య సముదాయాల యజమానులు బకాయలు వెంటనే చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.లేని యెడల తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం పురపాలక రెవెన్యూ నిమిత్తం పన్ను బకాయదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేటి నుంచే రంజాన్ మాసం ప్రారంభం

**సూర్య ఇల్లందకుంట**

ముస్లింల అతి పవిత్రమైన రంజాన్ మాసం నేటినుంచి మొదలు కానున్నట్లు ఇస్లాం మత పెద్దలు ప్రకటించారు. శుక్రవారం భారత దేశంలో ఎక్కడా నెలవంక దర్శనం కాకపోవడంతో ఆదివారం నుంచి ఉపవాసాలు చేపట్టనున్నారు. అయితే సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం కావడంతో శనివారం నుండే రంజాన్ మాసం ప్రారంభమైందన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలం లోని బావుపేట గ్రామంలో గల వికాస్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు,విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామానికి చెందిన పోలు రాజయ్య ఇటీవల అకాల మరణం చెందాడు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్న ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పత్తి కృష్ణారెడ్డి సహాయ సహకారాలతో వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని శనివారం పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొంతుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జున్నుతుల కోమల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చదువు జైపాల్ రెడ్డి, ఎండి. సలీం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థలలో తెలంగాణ పోలీస్ ఆంటీ నార్కోటిక్ బృందం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఎం కృష్ణమూర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్,జి రమేష్ ఎస్సై పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని ఈ రోజుల్లో యువతీ, యువకులు డ్రగ్స్ కు బానిస కావడం, కొద్దిమంది తాము చేస్తున్నామని తెలియకుండానే డ్రగ్స్ ఊబిలో కూరుకు పోతున్నారని, వాటి రకాలు పర్యవసానాలు,అలాగే డ్రైవింగ్, రోడ్డు భద్రత విధానాలపై అవగాహన లేక ఉజ్వల భవిష్యత్తును కోల్పోతున్నారని, సైబర్ క్రైమ్, సెక్యూరిటీపై తగు ఉదాహరణలతో చక్కని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని మాట్లాడుతూ సమాజ కట్టుబాట్లను ఉల్లంఘించకూడదని,దురాలవాట్లకు దూరంగా ఉంటూ, మీతో పాటు మీ చుట్టుపక్కల వారిని చక్కని అలవాట్లకు మార్చే శక్తి విద్యార్థికి ఉంటుందని తెలియజేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిన పోలీస్ శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి జాతరకు ఆహ్వానం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేది నుండి నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి జాతరకు రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మాపూర్ మాజి ఎంపీపీ సుదగోని శారద లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మాజి వైస్ ఎంపీపీ తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు గార్లని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు గీకూరు మల్లయ్య ఆలయానికి చందా అడగగా 21000/- రూపాయలు శ్రీనివాస్ రావు అందజేశారు.వీరితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ 10000/- రూపాయలు చందా అందజేశారు వీరితోపాటు రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్,బుర్ర వెంకటేష్ గౌడ్ బీనపల్లి శ్రీనివాస్, సిర్ర సమ్మయ్య, గీకురు రాములు, బీనపల్లి శ్రీనివాస్, కోలకాని వేంకటి, కొలకాని సంపత్, కొలకాని సాయిలు, కొలకాని కొమురయ్య, కొలకాని సాగర్, సిర్ర రాజు, బీనపల్లి పొచమల్లు, బీనపల్లి రాజమల్లు, బీనపల్లి అనీల్, మరియు కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పోరాడే వ్యక్తిని సస్పెండ్ చేయడం బాధాకరం

**సూర్య గన్నేరువరం**



బహుజన బిడ్డగా తీర్మానం మల్లన్న ఎమ్మెల్సీ చింత పండు వేణుగారును సస్పెండ్ చేయడం కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు ఎందుకంటే బహుజన వాదాన్ని వినిపించే వ్యక్తి తీర్మార్ మల్లన్న కాబట్టి వ్యక్తిని సస్పెండ్ చేయడం బహుజనలంతా ఏక తాటిపై గుణపాఠం చెప్తారని కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా జాగీర్ శ్రీనివాసులు అన్నారు. ప్రజాస్వామ్యం కాంగ్రెస్లో అర్హత లేదా రాహుల్ గాంధీ అన్నారు. అందరిదీ కాంగ్రెస్ పార్టీ అందరికీ కాబట్టి సస్పెండ్ చేయడం తగదు కాంగ్రెస్ పార్టీ ఎవరి సొత్తు కాదు ఏకపక్ష నిర్ణయం మంచిది కాదు తీన్మార్ మల్లన్న ప్రజాస్వామ్య గురించే కొట్లాడే వ్యక్తి సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉంది సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇన్చార్జ్ నటరాజ్ తీసుకోవద్దు ఎందుకంటే 20 సంవత్సరాల రాజకీ య అనుభవం ఉన్న వ్యక్తిని ఇవ్వాలా సస్పెండ్ చేయడం వారి మనోభా వాలు దెబ్బతీయడం పార్టీకి తీరం నష్టం ఇది ఎవరి పార్టీ ప్రజాస్వామ్యంలో ప్రజల పార్టీ నీ సొత్తు కాదు, బహుజన సస్పెండ్ చేయడం మంచిది కాదు అని గౌడ సామాజికవేత్త జాగిరి శ్రీనివాస్ ఖండిచారు.

## ఘనంగా పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలు


**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికిపండ్ల నరహరి జన్మ దినోత్సవం పురస్కరించుకొని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, గౌరవ అధ్యక్షుడు పాసాల రమేష్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ లో శనివారం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరువలేనిమన్నారు. ఒకవైపు ప్రిన్సిపల్ సెక్రటరీగా, మరో వైపు ఆలయ ఫౌండేషన్ అధ్యక్షులుగా ప్రజలకు సేవ అందిస్తున్నారని వారన్నారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు విద్యను అందించడంలో చేయూతను ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం హాస్టల్ విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణ హరి, జిల్లా నాయకులు వడ్నాల రవీందర్, మార్త ప్రకాష్, స్వర్గం నర్సయ్య, వేముల చంద్రశేఖర్, దుస్స శ్రీవాన్ పతి, ఎలిగేటి కిషన్, రేణుక, మెతుకు వంశీ, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటిసి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటిసి, బిఆర్ఎస్ నాయకులు ఆనందం రాజ మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, కమలాపూర్ మాజీ జెడ్పీటిసి పుల్ల నవీన్ కుమార్, నాయకులు సత్యనారాయణ రావు, ఇంద్రసేనారెడ్డి, భానుచందర్, మధు, మహేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మోడల్ వార్డులను తయారు చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- నూతన మున్సిపల్ చట్టం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**
**- నూతన గ్రూప్ 4 సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియంలో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం పై



నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ - అనధికార లే ఔట్ల క్రమబద్దికరణకు అవకాశం**
**- ఈ నెల 31వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ - కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అనధికార లే ఔట్ల క్రమబద్ధికరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ కోరారు. ఈ నెల 31వ తేదీలోగా ఎల్ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎల్ఆర్ఎస్ – 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ పూర్తయిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని, ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ లోగా క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందన్నారు.



**- 42వేలకు పైగా దరఖాస్తులు**

క్రమబద్ధీకరించని భూములలో ఎటు వంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకో వాలని కలెక్టర్ కోరారు. ఈ నెల 31వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకా శాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందా లని సూచించారు. జిల్లాలో ఎల్ఆర్ఎస్ కోసం 42,942 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అందులో 27,170 దరఖాస్తులు ప్రాసెస్ చేయగా ఇంకా 15,772 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు.

**- పరిశీలన ప్రారంభం**

2020 సంవత్సరంలో వెయ్యి రూపాయలు కట్టి ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వారి అర్జీల పరిశీలన ప్రారంభమైందని, తమ ప్లాటు రెగ్యుల రైజ్ చేసుకునే వారికి ప్లాటు రిజిస్ట్రేషన్ చేసు కున్న వాటి వాల్యుయేషన్ ప్రకారం ఎల్ఆర్ఎస్ లో దరఖాస్తు ఫీజు నిర్ణయిస్తారని కలెక్టర్ తెలిపారు. 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు తమ తమ పురపాలక, సంబం ధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

**- అనుమానాలు నివృత్తి చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్**

అనధికార లే ఔట్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు, అనుమానాలు నివృత్తి చేసేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో 18002331495 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవలు అందిస్తారని ఆయన అన్నారు.

# టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు ప్రారంభించిన టువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలి పారు. వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం సి ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, టాలీ, జీఎస్టి పై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులని అన్నారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సెంటర్లోనే వివిధ బహుళ జాతి సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని, ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో



మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్ లకు 2.4 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ గారు తెలిపారు. ఔత్సాహికులైన నిరుద్యోగ విద్యార్థులు అందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని, ఆసక్తి కల విద్యార్థులందరూ టాస్క్ కేంద్రానికి వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పెద్దపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులు నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరములకు పెద్దపల్లి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో గల టాస్క్ ఆఫీసులో సంప్రదించగలరని పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...

**సూర్య బోయినపల్లి**

మల్కాపూర్ గ్రామానికి చెందిన పబ్బల్ల కొమురయ్య తండ్రి పేరు భూమయ్య వయసు 55 సంవత్సరాలు కులం కురుమ అను అతడు మూడు నెలల క్రితం తన కులం సంఘంలో 30 వేల రూపాయలు తీసుకొని రెండు నెలలుగా అట్టి డబ్బులు కట్టడం లేదు శనివారం కులం చిట్టి ఉన్నందున అట్టి డబ్బులు కట్టడానికి తన దగ్గర డబ్బులు లేనందున అవి ఎలా కట్టాలో అని బాధపడుతూ శనివారం తన పొలం వద్ద ఉదయం ఆరు గంటలకు నైలాన్ తాడుతో కరెంటు పోల్కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని కొడుకు పబ్బల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

## మార్చి 15 లోపు బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**- ఎన్.పి.ఏ ను 1% లోపు తగ్గించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు**
**- విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు**
**- డి.పి.ఎం.లు, ఏపీ.ఎం లతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికా రులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90% మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10% బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 1.34% ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1% లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72% నుంచి 80% పెంచడం పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహ కారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్ ఏజెన్సీ, డైరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీ- హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ముత్తరం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరు కుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మం డలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురో గతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, పాఠ శాలల మరమ్మతు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ ఏప్రిల్ లోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన సి సి రోడ్డు నిర్మాణ పనులను మార్చి 15 లోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్కపేట రిజర్వాయర్ నుండి సింగసముద్రం చెరువు నింపాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మల్కాపేట రిజర్వాయర్ నుంచి సింగసముద్రం చెరువును నింపి యాసంగి పంటకు నీరు అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి కోరారు. ఈ మేరకు శనివారం రెడ్డి బోయిన గోపి ఆధ్వర్యంలో రైతులు, బిజెపి నాయకులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ మల్కపేట రిజర్వాయర్ నుండి సింగసముద్రం చెరువుకు నీరు రాకపోవడంతో పలు గ్రామాల్లో సుమారు 500 ఎకరాల్లో పంటలు ఎండి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మిడ్ మానేరు నుండి మల్కపేట రిజర్వాయర్ కు నీటిని నింపి అక్కడ నుండి సింగసముద్రం చెరువుకు నీటిని వదలాలని ఆయన కోరారు. ఇలా చేయడం వల్ల యాసం గి పంటకు నీరు అంది రైతులు నష్టపోకుండా ఉంటారని, పొట్ట దశలో ఉన్న వరి పంట ను కాపాడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. భారతీ య జనతా పార్టీ తరుపున తమ విజ్ఞప్తికి కలెక్టర్ స్పందించి రెండు మూడు రోజుల్లో నీరు వచ్చే ఏర్పాటు ఛేస్తామన్నారని ఆయన వెల్లడించారు.

# రైతుల హక్కుల పరిరక్షణపై అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




వ్యవసాయ సాంకేతిక అను ప్రయోగ సంస్థ ఆధ్వ ర్యంలో( Director ICAR ATARI, Zone X, Hyd) డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ కృషి విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ వారు పంటల రకాలు, రైతుల హక్కుల పరిరక్షణ పై తెలంగాణలోని కృషి విజ్ఞాన కేంద్రాలకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాం పూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొప్పుల సత్యనారా యణ ఉత్తమ రైతు అవార్డును Dr. త్రిలోచన మహాపాత్ర, డైరెక్టర్ జనరల్ భారత వ్యవసాయ పరిశోధన మండలి, న్యూఢిల్లీ, చైర్ పర్సన్ పంటల రకాలు, రైతుల హక్కుల పరిరక్ష ణ న్యూఢిల్లీ, Dr. D.K అగర్వాల్, రిజిస్ట ర్, పంట ల రకాలు, రైతుల హక్కులపై పరిరక్షణా, Dr. షేక్ మీరా, డైరెక్టర్ జోన్-X, వ్యవసాయ సాంకే తిక అను ప్రయోగ సంస్థ వారి చేతుల మీదుగా అందుకున్నారు. సత్యనారాయణ దాదాపుగా 850 వరి రకాలను పండిస్తూ, మేలైన వరి రకాలను సంరక్షిస్తూ, తన తోటి రైతులకు వివిధ రకాల వరి విత్తనాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తల సలహాలు ,సూచనలు పాటిస్తూ పంటల రకాలు ,సంరక్షణ లో సత్యనారాయణ చేసిన కృషికి కాను ఉత్తమ రైతు పురస్కారం అం దుకోవడం జరిగిం దనీ తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా వారు పంటల రకాలు ,రైతుల హక్కుల పరిరక్షణ పైన చేస్తున్న కృషికి , రైతు స్థాయిలో పంటల రకాల సంరక్షణ మీద అవగా హన కల్పించడం వంటి కార్య క్రమాల ఫలితంగా రామగిరి కిల్లా కృషి విజ్ఞాన కేంద్రం అప్రిసియేషన్ అవార్డును గౌరవనీ యులైన డాక్టర్ త్రిలోచన మహాపాత్రా చేతుల మీదుగా అందు కున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేం ద్రం ప్రధాన శాస్త్రవేత్త & అధిపతి డాక్టర్ శ్రీని వాస్, శాస్త్రవే త్తలు డాక్టర్ వెంకన్న డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా శ్రీకొం డా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకుల పతి Dr. దండ రాజిరెడ్డి, విస్త రణ సంచాలకులు Dr. విజయ, ఇతర విశ్వవిద్యాల య డైరెక్టర్లు, కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ ను, శాస్త్రవేత్తల బృందం రైతుని, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

## ఘనంగా ఐఏఎస్ పి నరహరి జన్మదిన వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో మధ్యప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నపూర్ణ సేవాసమితి నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ నసీరుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బసంత్ నగర్ కు చెందిన ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూనే ఆలయ ఫౌండేషన్ సంస్థను స్థాపించి పేద ప్రజల కోసం అనేక సామాజిక కార్యక్రమాలు కొనసాగించడం జరుగు తుందన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక సాయం అందించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవు లు పొంది పేద ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని ఆ భగవంతుడు కల్పించా లని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సమ్మెట సదాన ందం నేరెళ్ల రఘుపతి మేకల గణేష్ కొండపాక అశోక్ అబ్బరవేన రాజు, కొంగల కుమార్ ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గుణసాగర్ సభ్యులు ఇంగిలే రామారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కృష్ణన్ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్య క్షులు, జాతీయ తపాలా ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉన్నత కార్యదర్శి స్వర్గీయ ఎం. కృష్ణన్ 4వ వర్ధంతి వేడుకలు శనివా రం హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణ చిత్రప టానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఉద్యోగులకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో పోస్టుమా స్టర్ పత్తి అమ ర్నాథ్ రెడ్డి, పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యు. మహే ందర్, ఉద్యోగ సంఘ నాయకులు జక్కు రజినీకాంత్, బి. తిరుపతి నాయ క్, నాయకులు సిహెచ్ ప్రవీణ్, సమ్మ రాజు, మీస తిరుమలేష్, మోలుగురి శ్రీనివాస్, శివం, అనిల్, గౌరవ్, సంకటి హరీష్, సతీష్, స్వామి, రాజేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆపన్న హస్తం అందించిన బాల్య మిత్రులు

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి మండలం భూపాల పట్నం గ్రామానికి చెందిన గుర్రం దేవేం దర్ రెడ్డి గత కొద్ది రోజుల కిందట గుండెపోటుతో మృతిచెం దగా ఆయన స్నేహితులు ఆ కుటు ంబానికి ఆపనాస్తం అందించారు. చొప్పదండి పట్టణంలోని విద్యా భారతి ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్స రంలో పదవ తరగ తి పూర్తి చేసుకున్న బాల్య స్నేహితులు ఆ కుటుంబానికి ఆపనాస్తం అందిం చి మానవత్వాన్ని చాటుకున్నారు. దేవేందర్ రెడ్డి పదవ తరగతి బాల్యమి త్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఇద్దరు కూతుర్లు ఉండడంతో ఆ కుటుంబానికి 41 వేల నగదును జమజేసి అందచేశారు. భవిష్యత్తులో కూడా తమ మిత్రులందరం అండగా ఉంటామ ని ఆ కుటుం బానికి భరోసా కల్పించారు. ఈ కార్య క్రమంలో చొప్పదండి పట్టణ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, ఆర్నకొండ రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, దేశాయిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మునిగాల సాయి కృష్ణ, న్యాయ వాది మునిగాల శంకరయ్య, ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి,పంతంగి పర్షయ్య, గుర్రం పద్మా రెడ్డి, తెలుగు భాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ పలువురు స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ డా.శరణ్య మారుతి యాదవ్ దంపతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



యన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో కలవచర్ల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డా.శరణ్య మారుతి యాదవ్ పెళ్లి రోజు సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగిం ది. అనంతరం క్లబ్ అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్, డైరెక్టర్,మాజీ జడ్పీ టీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మహిళ లు అనేక రంగాల్లో రాణిస్తున్నారని, గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి మందు లు ,ఆపరేషన్ అవసరం లేకుండా అతి తక్కువ ఖర్చుతో ప్రకృతి వైద్యం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయడమే కాకుండా, సేవ రంగంలో కూడా ఎప్పుడు ముందుంటారని ఇప్పటివరకు నిర్వహించిన కంటి వైద్య శిబిరా లలో ముఖ్య పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు, వీరి సేవలను గుర్తిం చిన తెలంగాణ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, సీతక్క డాక్టర్ శరణ్య యాదవ్ ని అభినందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని , కలవచర్ల గ్రామానికి ,లయన్స్ క్లబ్ కు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఆసం తిరుపతి, గాండ్ల మోహన్, తీగల శ్రీధర్, గుండ రవి, రాజన్న పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి భారతీయ జన ఔషధీ పరియోజన పై అవగాహన ర్యాలీ

**సూర్య జగిత్యాల**




ప్రజలకు నాణ్యమైన బ్రాండెడ్ మందులను సరసమైన ధరలకు అందించడానికి సెప్టెంబర్ 2015 లో ఏర్పాటు చేయబడినదే "ప్రధాన మంత్రి జన ఔషది. దీని ద్వారా జనరిక్ మందులను సరఫరా చేస్తున్నారు. దీనికి మరింత ప్రోత్సాహాన్ని అందించడానికి బలోపేతం చేయడానికి "ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన" గా 2016 లో మార్చా రు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్యాధి కారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య శాఖ సిబ్బంది జనరిక్ ఔషధాల యజమానులు శనివారం ర్యాలీ నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దే శం ప్రజలలో విస్తృతమైన ప్రచారాన్ని కల్పించి ప్రజలు జనరిక్ ఔషధాల వినియోగించేలా అవగాహన కల్పించడం, డయాబెటిస్ ,బిపి మొదలగు దీర్ఘ కాలిక వ్యాధులకు వాడే మాత్రలు సరసమైన ధరలకు, అతి తక్కువ ధరలకే నాణ్యమైన మందులు లభిస్తాయి కావున ప్రజలు వినియోగి ంచుకోవాలని దీనివలన వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , ఏ ఎం ఓ సత్యనారాయణ సి హెచ్ ఓ శ్రీధర్, హెచ్ ఇ ఓ లు రాంకు మార్, శ్రీధర్ రాజేశం, హెల్త్ ఎడ్యుకేటర్స్ భూమేశ్వర్, శంకర్ , ఆరోగ్య పర్యవేక్షకులు శ్యామ్, మురళి ఇండీవర్ శ్యామ్ ,కుతుబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## నవ కవులకు పురస్కారం కొత్త ప్రోత్సాహం

**- డా. గండ్ర లక్ష్మణ రావు**

**సూర్య జగిత్యాల**



కవి ఇంటికి కళాశ్రీ అనే కార్యక్రమ నిర్వహణలో బాగంగా కళాశ్రీ సాహితీ వేదిక జగిత్యాల అధినేత గుండేటి రాజు, కొత్త అనిల్ కుమార్ లు అందించే పురస్కారాన్ని కవి కందూరి వేంకటేశ్వర్లుకి శనివారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.గండ్ర లక్ష్మణ రావు మాట్లాడుతూ "కళాశ్రీ చేస్తున్న కళా సేవలు నవ తరాలకు ఎంతో ప్రోత్సాహన్ని ఇస్తున్నాయి. వారి సేవలు ఇంకా కొనసాగాలి. కొత్త కవులకు పురస్కారం నూతన శక్తిని బాధ్యతను ఇస్తుంది. "అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ నిర్వాహకులు చిందం సునీత,అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి,మూలస్తం లావణ్య, మాడిశెట్టి గోపాల్, కే ఎస్ అనంత చార్య, వంగ గీతారెడ్డి,గాజుల రవీందర్, బొమ్మకంటి కిషన్, డా. కల్వకుంట రామకృష్ణలు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వాడలో గల గౌతమ్ మోడల్ స్కూల్ లో జాతీయ సైన్స్ డే (వైజ్ఞానిక ప్రదర్శన) కార్యక్ర మాన్ని ప్రిన్సిపాల్ టి అరుంధతి ఆధ్వర్యం లో శనివారం ఘనంగా నిర్వహిం చారు. పాఠశాల విద్యార్థు లతో పాటు పోషకులు కూడా హాజర య్యారు ఈ సందర్భంగా పోషకులు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయడం ఎంతో ఆనందించదగిన విషయమని ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో నిర్వహిస్తూ విద్యార్థులను ప్రతిభ వం తులుగా గౌతమ్ మోడల్ స్కూల్ చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ టి. అరుంధతి ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ సృజన, హై స్కూల్ ఇన్చార్జ్ హేమలత, ప్రైమరీ ఇంచార్జ్ గీతాంజలి, ఐ సి బ్యాచ్ ఇంచార్జ్ రఫిక్ తదితరులు పాల్గొన్నారు